మునుపు కలకత్తాలో 'కర్ మజుుం దార్ కంపెనీ' అనే ఓ కంపెనీ వుండేదెలెండి. వాళ్ళు పుస్తకాలు అచ్చు వెయ్యటమే గాకుండా అమ్మేవాళ్ళు కూడాను. ఆ మాటు కంపెనీవాళ్ళు దీనబంధు మిత్రాగారి పౌరాణిక నాటకం 'నలదమయంతి' అచ్చు వెయ్యాలనుకున్నారు. వాళ్ళకేమో శరచ్చంద్రుడి చేత ఆ పుస్తకానికి 'పీఠిక' రాయించాలని పుబలాటం.

ఇందుకోసమని సావిత్రీ ప్రసన్న చటోపాధ్యాయులవారూ, నరేంద్ర కుమార్ మజుందార్ మేష్టారూ, శరత్‌బాబు తాలూకు చిన్ననాటి నేస్తం విభూతిభూషణ భట్టూ, మరి గంటే అతుల కృష్ణదత్తూ ఓనాడు శివపురంలో వున్న శరత్ బాబుగారింటికి వెళ్లారు. సమయానికి శరత్ బాబు

# కాషిని

సూరిశెట్టి సాంబశివరావుబాబ్జీ





యింట్లో లేడు. చుట్టుపక్కల రోగుల్ని చూసేందు కెళ్ళాడు. మరి కాసేపటికి కల్లా హోమియోపతీ మందులపెట్టెతో తిరిగి వచ్చాడాయన.

శరచ్చంద్రుడికి అంతవరకూ సావిత్రీబాబంటే యెవరో నిజానికి తెలీదు. అందుకని విభూతిబాబు ఆయన్ని కాస్త పరిచయం చేశారు.

కానీ మధ్యలో శరత్ బాబు విభూతిబాబు మాటలకడ్డుపడి, "అవు నవును. మీ రచనలు నేను చదివా లెండి. మీరు 'ఉపాసన' పత్రిక కార్య కర్తల్లో ఒకరు గదూ! నిజంవే నంటారా?" అంటూ అడిగా రాయన్ని సూటిగా.

"అవును. 'ఉపాసన'కి సహాయ సంపాదకుణ్ణి లెండి" అంటూ ఒప్పు కున్నారు సావిత్రీబాబు.

"అది సరేగానీ, మీ సంపాదకుడు రాధాకమల ముఖర్జీ నా 'చరిత్ర హీనులు' విషయమై మీ పత్రికలో సుద్దీ బద్ధంలేకుండా యెట్లాంటి విమ ర్శలు మొదలెట్టారో చూస్తున్నారు గదా!- ఇంతకూ రాధాకమలబాబు 'ఉపాసన' సంపాదకత్వం మినహా యింకేవైనా చేస్తున్నారా అంటూ?" అని అడిగాడు శరత్ బాబు.

రాధాకమలబాబు కాలేజీలో లెక్చరరుగా వుంటున్నట్టు చెప్పాడు సావిత్రీబాబు.

అప్పుడు శరత్ బాబిలా మొద లెట్టాడు :-

"లెక్చెరరా!- ఆయన వయ సెంతుంటుంది?- ఏంవైనా నాకన్న తక్కువే అనుకుంటా?- పోనీ దీని మాటకేంగానీ ఆడవాళ్ళ చరిత్రల విషయంలో ఆయన కున్న అనుభవం యేపాటి చెప్పండి. అదికూడా నా కన్న తక్కువేనని ఢంకామీద దెబ్బ కొట్టి మరీచెప్పగలను. నేను రంగూన్లో వుండగా చుట్టుప్రక్కల ఆడవాళ్ల ఆత్మకథ లెన్నో గ్రహించి, సేకరించి అట్టేపెట్టాను. నిజానికి వాళ్ళ జీవితా లెంత విడ్డూరంగా, ఆశ్చర్యకరంగా వుంటాయో అప్పుడే గ్రహించాను. కామిని, అనే ఆమెని నాకు బాగా తెలుసు. ఆమె కథ కాస్త విన్నారంటే మీరు విస్తుపోవటమేకాదు, నిలువునా నీరై పోతారు. చెప్తా వినండి మరి !-

"కంచరపాడా రైలుకార్ఖానాలో శీతలచంద్రు డనే అతగాడు కమ్మరం పని చేస్తూండేవాడు. ఆ రోజుల్లో హఠాత్తుగా అంతకన్నా మంచిపని ఒకటి దొరగ్గానే ఆ యాసామీ నకీమని రంగూను కొచ్చిపడ్డాడు. వొచ్చేప్పు డతగా డొంటిగా రాలేదు. కామిని అనే అమ్మాయిని సైతం కట్టుకుని ఆమెతోబాటు వచ్చేశాడు. అప్పటికి వయసు యిరవైనాలుగో, యిరవై అయిదో వుంటాయి. అంతే!—అయితే

మాత్రమేం ?- తొలి యవ్వనం తాలూకు అందచందాలన్నీ ఆమెలో పుణికిపుచ్చుకున్నట్టున్నాయి. తీర్చి దిద్దినట్టున్న ఆమెవొళ్ళూ, వొంపులూ చూస్తుంటే యే మొగాడికయినా కళ్ళకు విందవుతుంది; కడుపు నిండి పోతుంది.

"శీతలచంద్రుడూ-కామినీ ఇద్దరూ నా 'మెస్'కి చేరువలోనే ఓ కుగ్రామంలో గుడిసెకట్టుకుని వుంటున్నారు. రంగూన్‌లో వుండే బెంగాలీవాళ్లు చిన్నా - పెద్దా యావన్మందీ నాకు తాస్తో కూస్తో పరిచయమే లెండి!- ఏదో పరదేశంలో వున్న బెంగాలీవాణ్ణవటం మూలాన్నే కాదుసుమండీ! హోమియోపతీ వైద్యం జోరుజోరుగా చేస్తున్నవాణ్ణవటం చేతకూడా వాళ్ళందరూ నాకు తెలుసు. మీరంతా అంటారే పసివాళ్ళూ, చిరుప్రాయంగలవాళ్ళూ అని - అట్లాంటి వాళ్ళందర్లోనూ మాంచి డాక్టరని కాస్త ఖ్యాతిగడించినవాణ్ణికూడా నాయిరి!-

"కొద్ది రోజులలోనే శీతలచంద్రుడూ కామినీ నాకు బాగా నేస్తాలై పోయారు వాళ్ళ గుడిసె వుంది చూశారూ. అది నేను రోజూ ఆఫీసుకెళ్ళే దార్లోనే వుంది. వాళ్ళిద్దరూ చిలకా గోరువంకలకి మల్లే యెంతో అన్యోన్యంగా - ఆనందంగా కాపురం చెయ్యటం నేను కళ్లారా చూస్తుండే వాణ్ణి. మరోసంగతి - కామిని చలవ కొద్దీ త్రాగుబోతు శీతలచంద్రుడు క్రమేపీ త్రాగుడు సైతం మానుకుని బాగుపడ్డాడనికూడా విన్నా. ఇలా వుండగా యేమయిందీ!- ఓనాడు నేనాఫీసునుంచి తిరిగొస్తుంటే కిటికీ చువ్వల వెనకాల నిలబడి యెవరికోసమో యెదురుచూస్తోంది కామిని. నేను వాళ్ళ గుమ్మమ్ముంగిలికి రాగానే ఆమె లబోదిబోమని మొత్తుకుంటూ, రాగాలుతీసుకుంటూ నా కడ్డంపడి- 'అయ్యగారండీ, అయ్యగారండీ, నాలుగు నాళ్ళబట్టి మా యింటతనికి మసూచికం ఒల్లిందండి. ఆటలమ్మవారు చల్లనిచూపు చూస్తుంది ఫర్వాలేదనుకుని ధీమాపడ్డానండి. మిమ్మల్ని అనవసరంగా యిబ్బంది పెట్టడంవెందుకని మీదాకా రాకుండా వూరుకున్నా. కాని నిన్న రాత్రి హటాత్తుగా వున్నట్టుండి యెక్కడాలేనంత జ్వరం వచ్చి పడ్డదండి. వొంటినిండా అమ్మవారు ఒల్లింది. చూశారంటే పోల్చుకోవడమే కష్టంనండి. ఒకేబాధ, చూళ్లేక బెంగపెట్టుకుని బెంబేలుపడి పోతున్నాను. దయచేసి కాస్త మందిప్పించి నా పసుపుకుంకుమ నిలబెట్టండి బాబుగారూ; మీరే దేవుడనుకుని దివ్వెట్టి పూజించుకుంటా' నంటూ చెప్తూ యకాయకిని రోదించటం మొదలెట్టింది.

"నే నాఫళంగా కాస్త వెనక్కితగ్గి- 'సరే కామినీ. నువ్వు లోపలికివెళ్ళు. నేను మెస్‌కెళ్ళి యిప్పుడేవొచ్చి చూస్తాలే' అని ధైర్యంచెప్పి వెళ్ళి పోయాను. తిరగొచ్చి శీతలచంద్రుడి అవస్థచూద్దును గదా!- ఇహా వర్ణించ టానికి మాటలు చాలవంటే సరా!- నాలుగురోజుల జ్వరానికి మనిషి యింత యిదిగా మారురూపు పడి పోతా డనీ, యింత బీభత్సం జరుగు తుందనీ కలలోకూడా అనుకోలేదు. అతను అతనేనంటే నిజానికి నమ్మలేక పోయాను. అంతులేని బాధతో అత గాడు కుంచించుకుని చాపచదర్లాగ చుట్ట చుట్టుకు పోతున్నాడు. కళ్ళ చూపులేదు. నోటమాటలేదు. కామిని వికారంగాపున్న అతని మొహంమీద మొహం పెట్టి,- 'ఏంవయ్యోయ్, చూశావా, అయ్యగారొచ్చారు. ఇక దిగులుపడక్కల్లేదు. బాబుగారి మంచి ఒక్క గుక్కెడు తాగావంటే నీ బాధ యెక్కడి దక్కడే పటాపంచ లై పోతుంది' అనిబిగ్గరగా అరిచి భరవసా చెప్పింది.

"నా మందులగురించి కామిని భలే మంచి సర్టిఫికెట్టయితే యిచ్చిందిగానీ నా సత్తువ నాకు తెలీదుగనకనా!- నామీదా, నా మందులమీదా అంత గట్టి నమ్మకం నాకు లేదాయిరి!- అయినా నాకున్న కాస్తోకూస్తో జ్ఞానం కొద్దీ జబ్బు పడిగట్టి అతగాడికి మంది చ్చాను. రోజూపొద్దుటా, సాయంత్రం అతణ్ణి చూసివొస్తున్నా, నావల్ల గుణం వేదీ కనిపించకపోగానే మరోడాక్టర్ని కూడా పిలిపించుకొచ్చారు. కాని ఆఖరికెవ్వరూ శీతలచంద్రుణ్ణి బ్రతికించ లేకపోయారు.

"శీతలచంద్రుడు డాఖరికి కన్ను మూ శాడు. కామిని పాపం కన్నీరుమున్నీ రుగా యేడ్చింది. మొత్తుకుంది. పెని మిటి పోయాడన్న విచారంతో ఆమె కృంగి కుమిలి పిచ్చిదానికి మల్లే ఐపోయింది. శీతలచంద్రుడు జబ్బుపడి మంచం పట్టినప్పుడు సవాచూశా గదూ!- పాపం ఆ మహాయిల్లాలు తిండీ, నిద్రా సమస్తం వొదులుకుని రాత్రనక, పగలనక అతగాడి కెంత సేవ చేసిందో - ఎన్నెన్ని సపర్యలు జేసిందో యీనాటికి మరవలేను. ఆమె చేసిన సేవ ఏ మహాపతివ్రతకూ రవ్వం తయినా తీసిపోదంటే నమ్మొండి.

"శీతలచంద్రుడు చనిపోయిన మర్రో జున నే నాఫీసుకెల్తూ చూద్దునుగదా!- కామిని వుంటున్నగుడిసెకి తాళం వేసి వుంది. ఆమె పాపం ఆ యిల్లు వొదిలి పెట్టి పోయిందని అక్కడివాళ్ళనడగ్గా తేలింది – అయితే యింతకూ యెటు వెళ్ళిపోయిందో కాకిపిట్టకయినా తెలీదు.

"రెండేళ్ళ తర్వాత నేను పాత



మెస్‌ని కాళీచేసి ఆఫీసుకి దగ్గర్లోనే ఓ మిత్రుడి మెస్‌లో బస పెట్టాను. ఏ రోజున ఆ కొత్త మెస్‌లో అడుగెట్టానో ఆవేళ ఓ గమ్మత్తు జరిగింది మెస్‌లో సామాను సర్ది సాయంకాలం షికారుకని అలా బయటికి బయల్దేరాను. జేబులో చుట్టలున్నాయి కాని అగ్గిపెట్టె సమయానికి లేకపోయింది. ఆ ఫళంగా రోడ్డుపక్కని ఓ చిల్లరకొట్టు కనిపిస్తే అగ్గిపెట్టెకోసం అటు వెళ్ళా; అక్కడ ఆ కొట్లో చూస్తే యింకేవిటీ?— కళ్ళు జిగేలుమన్నాయ్. శీతలచంద్రుడిభార్య కామిని సామాన్లు తూచి తూచి అడిగినవాళ్ళందరికీ ఇస్తోంది. ఒంటినిండా నగలూ—నవ్వూ నిండుగా వుంది. బంగారమయం—అదే పాతకాలపు నవ్వు—అదే పాత స్వభావం—అదే బందోబస్తుపోళ్ళు !—

"నన్ను చూచీ చూడగానే కామిని గబుక్కున కొంగు తలపైకి లాక్కుని లేచినిల్చుంది. నింపాదిగా కొట్టు దిగొచ్చి నాపాదాలకు నమస్కరించి చిరునవ్వు నవ్వుతూ 'ఏఁవండయ్యగారూ, కులాసాయేనా?' అంటూ పరామరిక చేసింది.


"'నామాటకేంగానీ నీ సంగతేఁవిటో చెప్పు కామినీ, ఎట్లావున్నావు?– నీవాలకం అదీ చూస్తుంటే భలేమజాగా వున్నట్టుంది. అవునా?' అని అడిగా.

"'అంతా తఁవరి దీవెనేనండయ్యగారూ' అని కాసేపు తటపటాయించి, బహుశా పాతచరిత్ర గుర్తుకొచ్చిందో యేఁవిటోగాని పల్లమాల్న సిగ్గుపడుతూ – 'బాబుగారూ, బ్రహ్మరాత నెవరు తప్పించగలరు. యమధర్మరాజు రా రమ్మని పిలుస్తుంటే యెవరు కాదనగలరు చెప్పండి. తఁవరు మాత్రం తక్కువవైద్యం చేశారా మరి!' అంటూ కొంగుతో కళ్ళనీళ్లు తుడుచుకుంది.

"మరికొంతసేపటిదాకా ఆమె తెప్పరిల్లి యిలా చెప్పటం మొదలెట్టింది – 'ఇదుగో, ఇతగాణ్ణి చూశారా?– వాయికి మా ఆయనకి సొయాం అమ్మ అప్పకొడుకే అవుతాడు. చిన్నాళ్ళబట్టి రంగూన్‌లోనె వుంటున్నాడు ఆయన జబ్బుపడ్డప్పుడు తరుచూ వొస్తూండేవాడు. మీరుకూడా అప్పుడప్పుడు మాయింట్లో చూసేవుంటారండయ్యగారూ. ఇతగాని చలవల్లే ఈ వేళ నేను రెండుపూటలా కడుపునిండా కమ్మని భోజనం తింటున్నా. ఈ యీసామి కిద్దరు పిల్లలండి, పాపం వాళ్ళమ్మ పోయింది. ఆ బాలపాపల మొహాలు చూచి జాలిపడి ఆఖరికిలా మల్లా కాపరం పెట్టాల్సొచ్చింది. లేకపోతే యేకూలో నాలో చేసుకుని కలోగంజో తాగి పడుండాల్సిన కర్మపట్టేది బాబుగారూ. ఇతగాడు కూడా ఆయనలాగే ఎంతో మంచివాడు పాపం. ముచ్చట మూడుమూపాలా అంతా ఆయనతీరేననుకోండి. నేనంటే ప్రాణంపెడ్తాడు. నా మాటంటే పడిచస్తాడు.'

"ఇదంతా వింటూంటే, ఇంతకూ కామిని మల్లా యితగాణ్ణి కట్టబెట్టుకుందనీ, ఇద్దరూ కాపురం చేసుకుంటున్నారనీ నా మనసుకి బోధపడింది. ఇద్దరూ మహామోజుగా – మజా మజాగా వున్నారు. అవునవును. శీతలచంద్రుడు జబ్బుపడ్డప్పుడు తరుచుగా ఓ ఆసామి వాళ్ళింటికొస్తూండేవాడు. అది నిర్ధారణ చేసుకుని – 'అయితే కామినీ, ఇతగాడు ఆ నివారణుడేనా?– ఇతని పేరు నివారణుడే కదూ, మరిచాన్లే" అన్నా.

"కామిని పకాల్న నవ్వింది. తలపై కొంగు కాస్త లాక్కుని – 'అవునం




"ఏమిటోయ్ దర్వాజా అడ్డంగా పెట్టించావు ?"
"రేపో మాపో మా ఆవిడ పుట్టింటినుంచి తిరిగొస్తుంది. ఈ సారి కొంచెం ఒళ్ళు చేశానని రాసింది."

---

దయ్యాగారూ - తమరికి తెలియందేముంది చెప్పండీ' అంది.

"అసలు శీతలచంద్రుడి దాంపత్య జీవితంలో కామినిని నేను కళ్ళారా చూశాను. అక్కడ ఆమె యెంతో హాయిగా - అంచక్కా వుండేది. ఆ తర్వాత శీతలచంద్రుడికి మశూచికం జబ్బినప్పు డతని పక్కలోనే కూర్చున్న కామినిని చూశా. తిండెరగదు. నిద్రెరగదు - ఎప్పుడుచూచినా యేదో బెంగతో పాపం యెండి యెండి, యేనుగు గున్నలాంటి మనిషల్లా పీనుగై పోయింది. కాలిపోయిన కొరకంచులాగ నల్లబడిపోయింది. మళ్లా ఆదే కామిని నిహారఝుడింట్లో యితని యిల్లాలుగా యిప్పుడు చూస్తున్నా. ఇప్పుడు కామిని కొరకంచులాగ నల్లగాలేదు. ఈమె ప్రతి అవయవంలోనూ వసంతం విరబూసినట్లుంది. యవ్వనం తొణికిసలాడ్తోంది. మొహంలోనూ, కళ్ళలోనూ కాలంనాటి అపూర్వమైన. అసాధారణమైన లావణ్యం వుట్టిపడ్తోంది.

"అయితే యింతకూ మనం ఆలోచించాల్సిన విషయం యిందులో వహాటుంది. కామిని కంచరపాకాలో వొదిలిపెట్టిపోయిన పెనిమిటికన్న యితగాణ్ణి యేమాత్రమయినా తక్కువ తక్కువ ప్రేమిస్తుందా, మీరే చెప్పండి. అప్పుడూ, యిప్పుడూ కూడా ఒక్కతే మాస్తనుగా వుంటోంది మరి!" -

అంటూ శరత్ బాబు ముగించాడు కథను.